వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కార్యవర్గం

వెల్దండి రవికుమార్ | పొన్నాల సంయుక్త | మండల పరశురాములు | పగడాల సరళ

హనుమకొండ, ఫిబ్రవరి 8: వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సొసైటీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ప్రొఫెసర్ సురేశ్‌లాల్, సంస్థ చైర్మన్ సిరాజుద్దీన్ తెలిపారు. హనుమకొండలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా వెల్దండి రవికుమార్, పొన్నాల సంయుక్త, కార్యదర్శులుగా మండల పరశురాములు, పగడాల సరళ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంస్థ అంతర్జాతీయ కోశాధికారి పొడిచెట్టి విష్ణువర్ధన్, బాధ్యులు ఘంటా రామారెడ్డి, ప్రొఫెసర్ విజయబాబు, పొన్నాల రామ్మోహన్, కాజీపేట పురుషోత్తం, ప్రగళ్లపాటి రాజ్‌కుమార్, బీటవరం శ్రీమన్నారాయణ, మైస ఎర్రన్న పాల్గొన్నారు.

'మున్నూరుకాపులను తక్కువగా చూపి కుట్ర చేశారు'

న్యూశాయంపేట, ఫిబ్రవరి 8 : తెలంగాణలో మున్నూరుకాపుల జనాభా 28 లక్షలు ఉంటే కులగణన సర్వేలో కేవలం 15 లక్షలు మాత్రమే ఉన్నట్లు చూపి కుట్ర చేశారని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపులు వరంగల్‌లో బీసీ రాజకీయ యుద్ధభేరి సభ విజయవంతం చేసినప్పటి నుంచి అగ్రకుల నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిద్ర పట్టడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా అడ్డువచ్చేది మున్నూరుకాపులేనని జనాభాను తగ్గించి చూపారన్నారు. సమావేశంలో సంఘం ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షుడు గైనేని రాజన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం పెంటయ్య, కార్యదర్శి బండి కుమారస్వామి, వరంగల్ తూర్పు, పశ్చిమ కన్వీనర్లు పోతు కుమారస్వామి, కనుకుంట్ల రవికుమార్ పాల్గొన్నారు.

'మాలలపై ప్రేమతో మాదిగలకు అన్యాయం'

కాజీపేట, ఫిబ్రవరి 8 : సీఎం రేవంత్‌రెడ్డికి మాలలపై ఉన్న ప్రేమతో మాల, మాల ఉపకులాలకు ఐదు శాతం, ఎస్సీల్లో అధిక జనాభా ఉన్న మాదిగలకు 9శాతం రిజర్వేషన్‌ను కేటాయించారనని, దీంతో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బండారి సురేందర్ అన్నారు. లక్ష డప్పులు-వేల గొంతుల కార్యక్రమానికి మద్దతుగా కాజీపేట చౌరస్తాలో రేణిగుంట్ల ఉమా మహేశ్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలకు పసునూరి మనోహర్ డప్పులు అందజేశారు. నాయకులు పసునూరి మనోహర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి క్రిస్టఫర్, రాజానపు క్రాంతి కుమార్, అరుణ్ రాజ్, సారంగపాణి, మాతంగి కిరణ్, స్వరాజ్, రాజు, బోడ్డు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలగిరికి ప్రత్యేక లగ్జరీ బస్సు

నయూంనగర్, ఫిబ్రవరి 8 : పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి 12న జరిగే అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వరంగల్-1 మేనేజర్ తెలిపారు.ఈ బస్సు ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 3 గంటలకు హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి బయలుదేరుతుందని పేర్కొన్నారు. పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ.3వేలు టికెట్ ఉంటుందని, వివరాలకు 9959226047, 9494107944, 7382855793లో నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సాహిత్య సంగీతం, కళల ద్వారా శాంతిస్థాపన

హనుమకొండ, ఫిబ్రవరి 8 : సాహిత్య సంగీతం, కళల ద్వారా కూడా సమాజంలో శాంతి వ్యాపిస్తుందని ప్రొఫెసర్ గూడ నరసింహమూర్తి పేర్కొన్నారు. హనుమకొండ పద్మాక్షిరోడ్డులోని ప్రముఖ మానసిక వైద్యుడు జగదీష్ బాబు కళా నిలయంలో గురువారం జరిగిన 14వ సాహిత్య సంగీత సమ్మేళనంలో ఏకశిల కరోకే క్లబ్ వ్యవస్థాపకుడు ప్రగళ్లపాటి రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సమాఖ్య వ్యవస్థాపకుడు సిరాజొద్దీన్, విప్పనపల్లి రవి కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★శ్రీ ఆర్కుఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

★ Hiring marketing executives & technicians for Solar company experience & freshers can apply Quadegre /IT/Diploma Ph: 9618290901
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
I, **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR,** Aged 26 yrs, Occu: House Wife, R/o. H.No. 7-3, Kasimpally Village, Bhupalpally Mandal, Jayashankar Bhupalpally Dist. My name Changed from **USAKAMALLA BHULAXMI**, to **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR**, for all purposes.

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

FLAT FOR SALE
★**Appartment Flat for Sale in** Karunya Homes, 5th Floor, 850 Sq.ft., Siddhartha Nagar, Fatima Nagar, Kazipet, Price: Rs. 30 Lakhs. Contact through Whatsapp message: 9440509659.
NT-08565

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

స్థానిక పోరుకు సన్నద్ధం

- ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికల నిర్వహణ
- ఏర్పాట్లలో నిమగ్నమైన యంత్రాంగం
- పెరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు
- జడ్పీకి చేరిన ఎన్నికల సామగ్రి
- పల్లెల్లో రాజకీయ వేడి

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం... ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు

హనుమకొండ, ఫిబ్రవరి 8 : స్థానిక సంస్థల పోరుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతున్నది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పుడు షెడ్యూల్ ప్రకటించినా నిర్వహించేందుకు జిల్లా పరిషత్ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే జిల్లా పరిషత్‌కు ఎన్నికల సమాగ్రి చేరుకుంది. వరంగల్ అర్బన్ జడ్పీ నుంచి హనుమకొండ జిల్లా పరిషత్‌గా మార్పు చెందడంతో జడ్పీ పరిధి పెరిగింది. వరంగల్ రూరల్ జిల్లాలో ఇప్పటి వరకు కొనసాగిన పరకాల డివిజన్‌లోని ఐదు మండలాలను హనుమకొండ జిల్లా పరిషత్‌లో చేర్చారు. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు పెరిగాయి. 129 ఎంపీటీసీలు, 12 జడ్పీటీసీలు, 12ఎంపీటీసీలతో హనుమకొండ జిల్లా పరిషత్‌గా అవతరించింది. ఇందుకు సంబంధించిన ముసాయిదా స్థానాల జాబితాను జడ్పీ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలోని గ్రామీణ మండలాల పరిధిలో 3,72,646 మంది ఓటర్లు ఉన్నారని, ఈ సంఖ్య ఎన్నికలు జరిగే నాటికి పెరిగే అవకాశం ఉందని జిల్లా పరిషత్ అధికారులు తెలిపారు.

ఏర్పాట్లలో నిమగ్నం..

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను జిల్లా పరిషత్‌ల ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీల గుర్తులపై జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ పత్రాలకు సంబంధించిన పేపర్లు, కవర్లు, ఎన్నికల మార్గదర్శకాల కరదీపికలు సైతం జిల్లా పరిషత్‌కు చేరుకున్నాయి. గత సంవత్సరం జూలైతో ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం ముగియగా, ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్నది.

పెరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు

జిల్లా పరిషత్ పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు పెరిగాయి. గతంలోని వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్‌లో 7 మండలాలుండగా 86 ఎంపీటీసీలు, ఏడు జడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాలు ఉన్నాయి. ఇప్పుడు హనుమకొండ జిల్లా పరిషత్‌గా మార్పు చేసి వరంగల్ రూరల్ జడ్పీలో ఉండే పరకాల డివిజన్‌లోని ఐదు మండలాలను ఇందులో చేర్చారు. దీంతో హనుమకొండ జిల్లా పరిషత్ 12 మండలాలుగా విస్తరించింది. వీటిలో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, కమలాపూర్, ఐనవోలు, వేలేరు ఏడు మండలాలు, ఆత్మకూరు, శాయంపేట, పరకాల, నడికూడ, దామెర ఐదు మండలాలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో ప్రస్తుతం 129 ఎంపీటీసీలు (130 ఎంపీటీసీ స్థానాల్లో వేలేరు మండలంలోని కన్నారం గ్రామం సిద్దిపేట జిల్లాలో కలుపగా మిగిలినవి 129), 12 జడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాలున్నాయి.

మండలాల వారీగా వివరాలు..

జిల్లా పరిషత్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 12 మండలాల్లోని 210 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 129 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో ఆత్మకూరు మండలంలో 9, భీమదేవరపల్లిలో 14, దామెరలో 8, ధర్మసాగర్‌లో 13, ఎల్కతుర్తిలో 12, హసన్‌పర్తిలో 9, ఐనవోలులో 13, కమలాపూర్‌లో 18, నడికూడలో 10, పరకాలలో 5, శాయంపేటలో 12, వేలేరులో 6 ఎంపీటీసీ స్థానాలున్నట్లు గుర్తించారు. అయితే 3,500 జనాభాకు ఒక్క ఎంపీటీసీ చొప్పున నిర్ణయించారు.

పల్లెల్లో రాజకీయ వేడి..

స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగనున్న నేపథ్యంలో పల్లెల్లో రాజకీయ వేడి రాజుకున్నదనే చర్చ జోరుగా సాగుతున్నది. ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడం, అధికారం యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నం కావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానుందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ఆశావహులు సమాయత్తం అవుతున్నారు. కాగా, అగ్ర నాయకులను మచ్చిక చేసుకొని ఎలాగైనా సీటు దక్కించుకోవాలనే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు ఆయా పార్టీల నాయకులు అంటున్నారు.

ఎన్‌హెచ్‌ఎం లక్ష్యాలను సాధించాలి

డీఎంహెచ్‌వో అప్పయ్య

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

వరంగల్ చౌరస్తా, ఫిబ్రవరి 8 : నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల లక్ష్యాన్ని వంద శాతం సాధించాలని హనుమకొండ డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. శనివారం కార్యాలయం ఆవరణలో పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దవాఖానాల వైద్యాధికారులతో జరిగిన సమావేశంలో ఆయన గడిచిన నెల రోజుల్లో పని తీరుపై సమీక్షించారు. ఉప కేంద్రాల వారీగా వెనకబడి ఉన్న ప్రాంతాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓపీ సేవల అనంతరం ఆ కేంద్రాలను సందర్శించి రికార్డుల నమోదు పరిశీలించాలన్నారు. సమయపాలన పాటించాలని, ఎప్పటికప్పుడు వివరాలను ఈ ఔషధి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మాతా శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 12 వారాల్లోపే గర్భిణులను గుర్తించి, ప్రసవం పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, అబార్షన్లు చేసినా 104, 1098, 181 లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు, జిల్లా క్షయ నియంత్రణాధికారి హిమబిందు, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి ఇఫ్తాదర్ అహ్మద్, మంజుల పాల్గొన్నారు.

వయో వృద్ధులకు ప్రాధాన్యమివ్వాలి

మాట్లాడుతున్న డీఆర్వో వైవీ గణేశ్

హనుమకొండ, ఫిబ్రవరి 8 : వయోవృద్ధులకు తగిన ప్రాధాన్యమివ్వాలని హనుమకొండ డీఆర్వో వైవీ గణేశ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం ఎంజీఎం దవాఖాన, పీహెచ్‌సీలో వృద్ధుల కోసం ప్రత్యేక ఓపీ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వారికి కేటాయించిన సీట్లలో వారే కూర్చునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కన్వీనర్ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా దవాఖానల నిర్వహణ అధికారి గౌతమ్ హన్, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తార్ అహ్మద్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి కృష్ణ, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, తీరాల యుగేంధర్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

కేయూ గేటు వద్ద నిరసన

న్యూశాయంపేట, ఫిబ్రవరి 8 : యూజీసీ నూతన నిబంధనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద పీడీఎస్‌యూ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ నాయకుడు మర్రి మహేశ్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలు ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్లిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్, సందీప్, సతీశ్, అశోక్, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

పనిచేయని వాటర్ ప్లాంట్

పట్టించుకోని అధికారులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 8 : పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ రెండు రోజులుగా రిపేరులో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ వారు రూ.5కు క్యాన్ వాటర్ ఇస్తున్నారు. ఈ ప్లాంట్ రిపేరులో ఉండడంతో ప్రజలు ప్రైవేట్ ప్లాంట్‌లో రూ.10తో క్యాన్ తీసుకుంటున్నారు. పంచాయతీ వారు నిర్వహిస్తున్న ప్లాంట్ నాలుగు నెలలకోసారి రిపేర్‌కు వస్తున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిపేర్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రేపటి గ్రీవెన్స్ రద్దు

హనుమకొండ, ఫిబ్రవరి 8 : కలెక్టరేట్‌లో సోమవారం జరుగనున్న గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్‌లో భాగంగా ఈ నెల 10వ తేదీన జరిగే గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నామని, జిల్లా ప్రజలు అర్జీలు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

శిక్షణ పొందిన వారికి పరీక్ష

నయూంనగర్, ఫిబ్రవరి 8 : హనుమకొండలోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన 2018-19 బ్యాచ్ అభ్యర్థులకు పరీక్ష నిర్వహించినట్లు యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ విజయశ్రీ తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, బ్యూటీషియన్, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్, ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్ మేకింగ్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషన్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన 108 మందికి 94 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. వీరికి హైదరాబాద్ సెట్విన్ బాధ్యులు పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

హైనా దాడిలో ఆవు మృతి

మరో ఆవు పరిస్థితి విషమం

ఐనవోలు, ఫిబ్రవరి 8 : మండలంలోని గర్మిళ్లపల్లి శివారులోని వ్యవసాయ క్షేత్రంలో కట్టేసిన పశువులపై హైనా దాడిచేసి ఒక ఆవును చంపి, మరో రెండు ఆవులను గాయపరిచింది. గ్రామానికి చెందిన రైతు చార్ల నారాయణ తన ఆవును శుక్రవారం సాయంత్రం వ్యవసాయ క్షేత్రం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం నారాయణ కుమారుడు అజయ్‌కుమార్ బావి దగ్గరకు వచ్చే సరికి ఆవు మృతిచెంది ఉండగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అటవీశాఖ అధికారులు సమాచారమిచ్చారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బలరామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని ఆవును చంపిన జంతువు పాదముద్రలను పరిశీలించి హైనాగా నిర్ధారించారు. అదే గ్రామానికి చెందిన లింగయ్యకు చెందిన రెండు ఆవులపై కూడా హైనా దాడి చేయగా అందులో ఒకదాని పరిస్థితి విషమంగా ఉంది.

కేయూలో విద్యార్థుల ఘర్షణపై ప్రత్యేక సమావేశం

కేయూలో సమావేశమైన వీసీ తదితరులు

నయూంనగర్, ఫిబ్రవరి 8 : కేయూ కామన్ మెస్‌లో గణపతి దేవా హాస్టల్ ఇంటిగ్రేటెడ్ విద్యార్థుల ఘర్షణ దృష్ట్యా విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో వీసీ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో విభాగాధిపతులు, సంబంధిత అధికారుల సమావేశం జాయింట్ డైరెక్టర్లతో నిర్వహించినట్లు రిజిస్ట్రార్ రామచంద్రం తెలిపారు. విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన పూర్వాపరాలు చర్చించామని, ఘటనపై అధ్యాపకులతో కమిటీని వేసి, చైర్మన్‌గా క్యాంపస్ ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, మెంబర్లుగా ఆచార్యులు మనోహర్, హన్మంతు, వాసుదేవారెడ్డి, శాస్త్రి, రాజ్‌కుమార్, సుజాత, క్యాంపస్ కళాశాల సహాయ రిజిస్ట్రార్ శ్రీధర్‌ను మెంబర్ కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. వారం రోజుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమై రిపోర్టు సబ్మిట్ చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో నాన్‌బోర్డర్ల విషయంపై పోలీసులతో సంప్రదిస్తామని, వ్యూహాత్మక ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందనలు..

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన ఎన్‌సీసీ కెడెట్‌లు గణతంత్ర వేడుకలు, అనంతరం వివిధ ఈవెంట్లలో పాల్గొని తమ ప్రతిభ చాటారు. కాగా, విద్యార్థులను కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం అభినందించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు.

జాతీయ సెమినార్ బ్రోచర్ల ఆవిష్కరణ..

న్యూశాయంపేట : కేయూ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీల్లో 'భారత సమాజంలో సంకీర్ణ రాజకీయాలు-ప్రజాస్వామ్యం' అంశంపై నిర్వహించనున్న జాతీయ సెమినార్ బ్రోచర్లను వీసీ, రిజిస్ట్రార్లతో పాటు సోషల్ సైన్స్ డీన్ మనోహర్ ఆవిష్కరించారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు సత్యనారాయణ, నాగరాజు, సంజీవ, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, స్కాలర్స్ నరసింహారావు, కేతపాక ప్రసాద్, రుబీనా, కల్లేపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

న్యాయం కోసం సుప్రీంకోర్టుకు సైకిల్‌యాత్ర

సైకిల్‌పై వెళుతున్న బొమ్మనేని చంద్రారెడ్డి

కమలాపూర్, ఫిబ్రవరి 8 : జనగామ జిల్లా జఫర్‌ఘడ్ మండలం రఘునాథపల్లి గ్రామానికి చెందిన బొమ్మనేని చంద్రారెడ్డి న్యాయం కోసం సుప్రీంకోర్టుకు సైకిల్‌యాత్రగా బయలుదేరినట్లు తెలిపారు. ఈ నెల 7న రఘునాథపల్లి గ్రామం నుంచి సైకిల్‌పై బయలుదేరి ఉప్పల్ మీదుగా జమ్మికుంట వైపు వెళ్తున్నాడు. 2019 సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేయగా, గ్రామానికి చెందిన కొమురారెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, చిన్న పెద్దిరెడ్డి తనతో బలవంతంగా విత్‌డ్రా చేయించినట్లు చెప్పాడు. విత్‌డ్రా విషయంపై ఎన్నికల కమిషన్‌ను కలిసినా న్యాయం జరగలేదని, న్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంకట్‌రెడ్డి, జువారి రమేశ్, మట్టెపల్లి వెంకటేశ్వర్లు కలిసి కేసును కొట్టేయించారని, హైకోర్టును సంప్రదిస్తే మానవ హక్కుల కమిషన్‌ను కలువమన్నాని తెలిపాడు. మానవ హక్కుల కమిషన్‌ను కలిస్తే పట్టించుకోలేదన్నాడు. గ్రామంలోని రెడ్డి సంఘం నుంచి తనను బహిష్కరించారని, వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్లెక్సీలు కట్టుకుని సైకిల్‌పై న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వెళ్తున్నట్లు చెప్పాడు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ వీసీ జయరాంరెడ్డి

గోమాత పుస్తకావిష్కరణ

కమలాపూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని వంగపల్లికి చెందిన పింగిళి సుదర్శన్‌రెడ్డి రచించిన గోమాత పుస్తకాన్ని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్స్‌లర్ జయరామరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 90 ఏండ్ల వయసులో సుదర్శన్‌రెడ్డి తన మేధా సంపత్తిని ఉపయోగించి గోమాత పుస్తకం రాయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ కిషన్‌రావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు రాజ్ మహ్మద్, ఏసీపీ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కిట్స్‌లో ముగిసిన 'సంస్కృతి'

పాటపాడుతున్న గాయకుడు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 8 : కిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి స్టూడెంట్ కల్చలర్ కార్నివాల్ సంస్కృతి వేడుకలు శనివారం ముగిశాయి. ప్రిన్సిపాల్ అశోక్‌కెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు దాండియా, స్ట్రీట్ ఆర్ట్ ఫెయిర్, లైవ్ ఫొటోగ్రఫీ, ట్రెజర్ హంట్‌తో పాటు డీజే పాటలతో అలరిచారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీలత, నర్సింహారావు, అసోసియేట్ ప్రొఫెసర్ ప్రభాకరాచారి పాల్గొన్నారు.

22 మంది విద్యార్థులపై కేసు నమోదు

నయూంనగర్, ఫిబ్రవరి 8 : కేయూలో శుక్రవారం జరిగిన ఘర్షణ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సు మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు గణపతిదేవ హాస్టల్ కామన్‌మెస్‌లో కొట్టుకున్న విషయం తెలిసిందే. కాగా, ఘర్షణకు బాధ్యులైన 22 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

మల్లికాంబలో దంత వైద్య శిబిరం

హనుమకొండ, ఫిబ్రవరి 8 : బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శనివారం ఫ్లోరా డెంటల్ కేర్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. వంద మంది మానసిక దివ్యాంగులకు దంత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ మౌక్తిక, కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల, ప్రొఫెసర్ పద్మ, కోడం కల్యాణ్, మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవీరెడ్డి పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

హసన్‌పర్తి,